క్లుప్తంగా

విద్యా సామగ్రి వితరణ



విద్యార్థులకు విద్యాసామగ్రి అందజేస్తున్న అప్పారావు దంపతులు, ఉపాధ్యాయులు

వేపాడ: మండలంలోని బల్లంకి ప్రాథమిక పాఠశాలలోని 50 మంది విద్యార్థులకు ఆ పాఠశాల పూర్వ విద్యార్థి తాడాన అప్పారావు, విజయకు మారి దంపతులు విద్యాసామగ్రి వితరణ చేశారు. బుధవారం ఆ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు పెన్నులు, స్కేళ్లు, జామెట్రీ బాక్సులు,స్కెచ్ పెన్నులు, తదితర సామగ్రిని అందజేశారు. ఉపాధ్యాయులు జగదీశ్వరరావు, శ్రీరాములు, అప్పారావు, విద్యార్థుల తల్లి దండ్రుల కమిటీ చైర్మన్ జగ్గారావు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల వినతి



ఎమ్మెల్యే అప్పలనరసయ్యకు వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు

గజపతినగరం: తమ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్యకు బుధవారం వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు వి.లక్ష్మి, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం.సుభాషిణి, జ్యోతి మాట్లాడుతూ వేతనాల పెంపు, తదితర డిమాండ్లను నెరవేర్చాలని కొద్దిరోజులుగా అంగన్‌వాడీ కార్యకర్తలు,హెలర్లు సమ్మె చేస్తున్నారని వివరించారు. ఎమ్మెల్యే స్పందించి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని చెప్పారు.

విద్యార్థి వైద్యం కోసం సహాయం



విద్యార్థికి నగదు అందజేస్తున్న ఎంపీపీ ప్రమీల

గుర్ల: మండలంలోని పాలవలస హైస్కూల్ విద్యార్థి కె. పవన్ కుమార్ పార్కిన్సన్స్ వ్యాధితో బాధపడుతున్నాడు. విద్యార్థి వైద్యం కోసం అమ్మ సేవా సొసైటీ సభ్యులు సమకూర్చిన రూ.10వేల నగదును ఎంపీపీ పొట్నూరు ప్రమీల, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పొట్నూరు సన్యాసినాయుడు పాఠశాల వద్ద విద్యార్థికి బుధవారం అందజేశారు. అమ్మ సేవా సొసైటీ సేవలను నాయకులు కొనియాడారు. వైస్ ఎంపీపీ తోట తిరుపతిరావు, అమ్మ సేవా సొసైటీ సభ్యుడు పురుషోత్తం పాల్గొన్నారు.

నేడు ప్రభుత్వ భవనాల ప్రారంభం

దత్తిరాజేరు: టి.భూర్జవలస గ్రామంలో హెల్త్ వెల్ నెస్ సెంటర్‌ను, దత్తి గ్రామంలో సచివాలయం, రైతుభరోసా కేంద్రం నూతన భవనాలను ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య గురువారం సాయంత్రం ప్రారంభించనున్నారని ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం బుధవారం తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలని కోరారు.

అయోధ్య అక్షింతల ఊరేగింపు



సోమలింగాపురంలో అక్షింతలను వాహనాల్లో ఊరేగిస్తున్న విశ్వహిందూ పరిషత్ సభ్యులు

మెరకముడిదాం: అయోధ్య రామ జన్మభూమి నుంచి తీసుకువచ్చిన అక్షింతలను విశ్వహిందూ పరిషత్ ఆధ్వ ర్యంలో సోమలింగాపురంలో రెండు వ్యాన్లలో ఊరేగించారు. అనంతరం అక్షింతలను గ్రామంలో ప్రతి ఇంటికీ పంపిణీ చేశారు. అక్షింతలను మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు అందజేస్తామని విశ్వహిందూ పరిషత్ సభ్యులు తెలిపారు. అక్షింతలను మండలానికి తీసుకువచ్చినందుకు విశ్వహిందూపరిషత్ సభ్యులను డీసీఎం ఎస్ మాజీ చైర్మన్, పలు ఆలయాల ధర్మకర్త ఎస్.వి.రమణరాజు, స్థానిక ఎంపీటీసీ ఎస్.సీతారామరాజు అభినందించారు. గ్రామపెద్దలు పాల్గొన్నారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్



శృంగవరపుకోట: ధర్మవరం ఉన్నత పాఠశాల మైదానంలో వాలీబాల్ పోటీలో తలపడుతున్న క్రీడాకారులు



వేపాడ: కుమ్మపల్లిలో మాట్లాడుతున్న ఎంపీపీ సత్యవంతుడు

క్రీడల్లో రాణించే వారికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, ఇతర ప్రజాప్రతినిధులు అన్నారు. గజపతినగరం, ఎస్.కోట, చీపురుపల్లి నియోజకవర్గాల్లో 'ఆడుదాం- ఆంధ్రా' టోర్నమెంట్‌లో భాగంగా రెండో రోజు గురువారం క్రీడా పోటీలు ఉల్లాసంగా...ఉత్సాహంగా సాగాయి. దత్తిరాజేరు మండలంలోని షికారుగంజి మోడల్ స్కూల్ మైదానంలో ఆటల పోటీలను ఎమ్మెల్యే అప్పలనరసయ్య, ఎస్.కోట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోటీలను ఎమ్మెల్సీ రఘురాజు అలాగే పలు గ్రామాల్లో మండల, స్థానిక ప్రజాప్రతినిధులు ప్రారంభించారు.

– దత్తిరాజేరు/శృంగవరపుకోట /వేపాడ/జామి/గుర్ల/బొండపల్లి



గుర్ల: నడుపూరులో పోటీలను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ అప్పలనాయుడు



శృంగవరపుకోట: ఎస్.కోటఉన్నత పాఠశాలలో షటిల్ ఆడుతున్న ఎమ్మెల్సీ రఘురాజు దంపతులు



బొండపల్లి: దేవుపల్లిలో పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ చలం నాయుడు



జామి: చింతాడలో వాలీబాల్ పోటీలు



దత్తిరాజేరు: షికారుగంజి మోడల్‌లో ఎమ్మెల్యే అప్పలనరసయ్యకు స్వాగతం పలుకుతున్న విద్యార్థులు

పేదల సంక్షేమమే లక్ష్యం

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే కడుబండి



పుణ్యగిరిలో వృద్ధురాలికి పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

శృంగవరపుకోట: పేద ప్రజల సంక్షేమం, వారి సంతోషమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అనేక పథ కాలు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరా వు అన్నారు. ఎస్.కోట పట్టణంలోని పుణ్యగిరి, రేగ పుణ్య గిరిలో బుధవారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే గడప గడపకూ వెళ్లి నాలుగు న్నరేళ్ల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో పథకాల ద్వారా ప్రతీ కుటుంబానికి కలిగిన లబ్ధిని వివరించి, సీఎం జగన్ సందేశంతో కూడిన బ్రోచర్‌ను అందజేశారు. అలాగే ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అర్హులకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, పేదల జీవన ప్రమాణాలు మెరుగు పరిచామని చెప్పారు. ఈసంక్షేమ, అభివృద్ధి పాలన కొనసాగాలంటే 2024 ఎన్నికల్లో మళ్లీ జగన్ అన్నను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మోపాడ కుమార్, పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ రెహ్మాన్, ఎంపీటీసీ ఆర్.ధారగిరి, వార్డు సభ్యులు మజ్జి శేఖర్, సీదరి అర్జున్‌భర్గో, నాయకులు కదారి అప్పయ్య, వాకాడ రాంబాబు, చింతల నారాయణమూర్తి, ఆవాల కృష్ణ, చిప్పాడ రమణ, వై.అప్పల సత్యం, మోపాడ ఈశ్వరరావు, వై.ఈశ్వరరావు, మోపాడ కోటి, నక్కా నాగరాజు, వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థతో సేవలు చేరువ

- ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే అప్పలనరసయ్య



కె.కొత్తవలస సచివాలయ భవనం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే అప్పలనరసయ్య



షికారుగంజిలో హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

దత్తిరాజేరు: ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి నెలకొల్పిన గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలు చేరువయ్యాయని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. మండలంలోని షికారుగంజి గ్రామంలో రూ.60 లక్షలతో నిర్మించిన సచివాలయ, వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనాలను, కె. కొత్తవలసలో రూ.80 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం(ఆర్బీకే) భవనాలను స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గతంలో ప్రజలు ప్రభుత్వ, వైద్యసేవల కోసం, రైతులు విత్తనాలు, ఎరువుల కోసం మండల, జిల్లా కేంద్రాలకు వెళ్లాల్సి వచ్చేదని గుర్తు చేశారు. నేడు ఆసేవలన్నీ సచివాల యాలు, హెల్త్ క్లినిక్‌లు, ఆర్బీకేల ద్వారా గ్రామాల్లోనే అందుతున్నాయన్నారు. ఆర్బీకేల్లో రైతులకు ఎరువులు, విత్తనాలు,పురుగు మందులు అం దించడమే కాకుండా ధాన్యం కొనుగోలు కూడా చేస్తున్నట్లు చెప్పారు.

ఇళ్ల స్థలాల మంజూరుకు ఆదేశం

గతంలో తమకు వివిధ కారణాలతో ఇళ్ల స్థలాలు ఇవ్వలేదని కె.కొత్తవలస గ్రామ మహిళలు ఎమ్మెల్యే అప్పలనరసయ్య దృష్టికి తీసుకువెళ్లారు. ఎమ్మె ల్యే వెంటనే ఆర్డీఓతో మాట్లాడి 80 మందికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ఆదేశించారు. స్థలాలు మంజూరు చేయాలని ఆర్డీఓ తహసీల్దార్ ను ఆదేశిస్తామని ఆర్డీఓ హామీ ఇవ్వడంతో మహిళలు సంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు, జెడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, వైస్ ఎంపీపీలు బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్, సర్పంచ్‌లు వెంకటరావు, వెంకటనాయుడు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దన్నాన త్రినాథరావు, మాజీ సర్పంచ్ రెడ్డి సింహాచలం, నాయకులు చప్ప సత్యానారాయణ, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

పరామర్శ



సత్యారావుకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

జామి: అట్టాడ గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్‌నేత, మాజీ సర్పంచ్ రెడ్డి పల్లి సత్యారావు ఇటీవల అనారో గ్యంతో మృతి చెందారు. ఆయన కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య బుధవారం పరామ ర్శించారు. సత్యారావు చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల లు వేసి నివాళులర్పించారు.

సకాలంలో సమస్యలను పరిష్కరించాలి

దత్తిరాజేరు: గ్రామాల్లో ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు అధికారులకు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ శాఖల వారీగా సమస్యలు, ప్రగతిపై చర్చించారు. ఏఓ అనూరాధ మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు తరలిస్తున్నామని చెప్పారు. విద్యుత్ శాఖ ఏఈ ఆదిత్య మాట్లాడుతూ గ్రామాల్లో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని సభకు వివరించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు సమ్మెకు వెళ్లడంతో సర్పంచ్‌ల సహకారంతో గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలను సచివాలయ సిబ్బంది ద్వారా నిర్వహిస్తున్నామని జరుగుతుందని ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం, ఎంఈఓ వెంకటరావు చెప్పారు. ఎంపీటీసీలు, సర్పంచ్‌లు తమ గ్రామాల్లో సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు.జెడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, వైస్ ఎంపీపీలు బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్, ఏఎంసీ వైస్ చైర్మన్ మండల శ్రీను, పీఏసీఎస్ అధ్యక్షుడు సుమల శ్రీను పాల్గొన్నారు.

30న హిందూ ధార్మిక సమ్మేళనం

లక్కవరపుకోట: మండల కేంద్రంలోని గ్రీన్ సీటీ లేఅవుట్‌లో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం హిందూ ధార్మిక సమ్మేళనం నిర్వహించనున్నట్లు ఆశాఖ ప్రతినిధి కొరుపోలు అప్పారావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి అతిథిగా ఏపీ సాధుపరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి హాజరవుతారని పేర్కొన్నారు. సనాతన, సంస్కృతీ,సంప్రదాయాలు, వాటి విశిష్టతను మననం చేసుకునే ప్రయత్నంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు.

రక్తదానానికి ముందుకు రావాలి



శిబిరంలో రక్తదానం చేస్తున్న యువకులు

బొండపల్లి: రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని బోడసింగిపేటలోని సాయిసిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ శీరంరెడ్డి పెద్ది నాయుడు పిలుపునిచ్చారు. జాతీయగీతం జనగణమన గీతాన్ని తొలిసారి పాడిన రోజును పురస్కరించుకుని సాయి సిద్ధార్థ కాలేజ్ లో బుధ వారం రక్తదానం శిబిరం నిర్వహించారు. శిబిరంలో 52 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. విజయనగరం జీజీహెచ్ బ్లడ్ బ్యాంకు, గజపతినగరంలోని సీహెచ్‌సీ వైద్య సిబ్బంది దాతల నుంచి రక్తం సేకరించారు. 42వ సారి రక్తదానం చేసిన ఆ కళాశాల కరస్పాండెంట్ శీరం రెడ్డి చంద్రశేఖర్‌ను ఆదర్శంగా తీసుకోవాలని పెద్దినాయుడు సూచించారు.ఎస్.శారధా నాయుడు, ప్రిన్సిపాల్ కె.వెంకటరమణ, బ్లడ్ బ్యాంక్ వైద్యాధికారి మైత్రేయి పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన



సిలిండర్ నుంచి వచ్చే మంటలను అదుపు చేసే విధానంపై అవగాహన కల్పిస్తున్న ఫైర్ సిబ్బంది

కొత్తవలస: అగ్నిప్రమాదాల నివారణపై కొత్తవలస అగ్నిమాపకశాఖ ఎస్ఐ వై.ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో తుమ్మికాపల్లి గేటు సమీపంలోని కాలనీ మహిళలకు బుధవారం అవగాహన కల్పించారు. ఇళ్లలో వంట చేసేటప్పుడు గ్యాస్‌లీకై సిలిండర్ నుంచి వచ్చే మంటలను అదుపు చేసే విధానాన్ని ప్రయోగాత్మకంగా వివరించారు. అగ్ని ప్రమాదాలు సంభవించే సమయంలో సమయస్ఫూర్తితో వ్యవహరిస్తే నష్టాన్ని నివారించవచ్చని ఎస్ఐ చెప్పారు. అగ్నిమాపక సిబ్బంది పి.గిరిబాబు,ఎస్.వి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల్లో తృతీయ స్థానం

మెరకముడిదాం: వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా ఈనెల 24న నిర్వహించిన జిల్లాస్థాయి వ్యాసరచన పోటీల్లో గర్భాం మోడల్‌స్కూల్ విద్యార్థిని జె.పూజితషాలిని తృతీయస్థానంలో నిలిచింది. జేసీ మయూర్‌అశోక్ చేతులు మీదుగా రూ.750 నగదు బహుమతి, సర్టిఫికెట్ అందుకుంది. విద్యార్థినిని పాఠశాల ప్రిన్సిపాల్ అరుణ బుధ వారం అభినందించారు.

జనవరి 12 వరకు లెప్రసీ సర్వే



వియ్యంపేట పీహెచ్‌సీలో వాల్ పోస్టర్లును ఆవిష్కరిస్తున్న వైద్యాధికారి గోపాలకృష్ణ, తదితరులు

కొత్తవలస: వియ్యంపేట, కొత్తవలస పీహెచ్‌సీల పరిధిలో లెప్రసీ సర్వే బుధవారం ప్రారంభమైంది. ముందుగా ఆయా పీహెచ్‌సీల్లో వైద్యాధికారులు గోపాలకృష్ణ, సీతల్ వర్మ వైద్య సిబ్బందికి సర్వేపై అవగాహన కల్పించారు. వైద్యాధికారులు మాట్లాడుతూ జనవరి12వ తేదీ వరకు సర్వే నిర్వహించను న్నట్లు తెలిపారు. ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలను 20 బృందాలుగా ఏర్పాటు చేశామని, వీరు ప్రతీ ఇంటికి వెళ్లి లెప్రసీ సర్వే చేసి, వ్యాధి గ్రస్తులను గుర్తిస్తా రన్నారు. శరీరంపై స్పర్శలేని రాగి, గోదుమ రంగు మచ్చలు ఉంటే కుష్టు వ్యాధిగా పరిగణించవచ్చన్నారు. వ్యాధిని ప్రారంభ దశలో గుర్తించి, మందులు వినియోగిస్తే అంగవైకల్యం రాదన్నారు.అనంతరం సర్వేకు సంబంధించిన వాల్ పోస్టర్లును ఆవిష్కరించారు.

పాస్టర్లకు దుస్తుల పంపిణీ



పాస్టర్లుకు దుస్తులు అందజేస్తున్న మాజీ ఎంపీ ఝాన్సీలక్ష్మి

చీపురుపల్లిరూరల్(గరివిడి): క్రిస్మస్ పండగను పురస్కరించుకుని చీపురుపల్లి నియోజకవర్గంలోని 150 మంది పాస్టర్లకు ధీర ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం దుస్తులు పంపిణీ చేశారు. గరివిడి వైఎస్సార్‌సీపీ కార్యాలయం లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ బొత్స ఝాన్సీలక్ష్మి అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదలను ఆదుకోవాలనే ఆలోచనతోనే బొత్స సందీప్‌బాబు ధీర ఫౌండేషన్‌ను స్థాపించారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేద పిల్లల విద్య, పేదల వైద్యానికి, జాతీయ,అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీలకు వెళ్లే వారికి తమ వంతు సహాయం ధీర ఫౌండేషన్ నుంచి అందిస్తున్నామని చెప్పారు. చీపురుపల్లి, గరివి డి ఎంపీపీలు ఇప్పిలి వెంకటనరసమ్మ, మీసాల విజయలక్ష్మి, గరివిడి జెడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, గుర్ల జెడ్పీటీసీ శీర అప్పల నాయుడు, నాయకులు కె.వి.సూర్యనారాయణరాజు,ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, మాజీ ఎంపీపీ కొణిశ కృష్ణం నాయుడు, ఇప్పిలి అనంతం,తిరుపతిరావు, పొట్నూరు సన్యాసినాయుడు, ఎలకల అప్పల నాయుడు పాల్గొన్నారు.

క్రీడాకారులకు సదుపాయాలు కల్పించాలి

- అధికారులకు కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశం



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ నాగలక్ష్మి

మెంటాడ(గజపతినగరం రూరల్): 'ఆడుదాం-ఆంధ్రా' క్రీడా పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు అన్ని సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. మరుపల్లి ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన 'ఆడుదాం-ఆంధ్రా' క్రీడాపోటీలను ఆమె పరిశీలించా రు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ 'ఆడుదాం-ఆంధ్రా' క్రీడా పోటీలను ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, అందుకు తగ్గట్లు ఏర్పాట్లు కూడా బాగుండాలన్నారు. మైదా నాల వద్ద కనీస వసతులు కల్పించాలని సూచించారు. కలెక్టర్ వెంట ఎంపీడీఓ కిశోర్‌కుమార్, సర్పంచ్ రామలక్ష్మి ఉన్నారు.

పథకాలను సద్వినియోగించుకోండి



లక్కవరపుకోట: రంగాపురంలో లబ్ధిదారులకు ఆయుష్మాన్ భారత్ కార్డులు అందజేస్తున్న బీజేపీ నాయకులు



గజపతినగరం: పురిటిపెంటలో మోదీ సందేశాన్ని వింటున్న నాయకులు, అధికారులు

లక్కవరపుకోట/గజపతినగరం: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగించుకోవాలని బీజేపీ నాయకులు సూచించారు.ఎల్.కోట మండలంలోని రంగాపురం, గజపతినగరం మండలంలోని పురిటిపెంట గ్రామంలో బుధవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను, ప్రధాని నరేంద్రమోదీ సందేశాన్ని ప్రత్యేక వాహనంలోని ఎల్‌సీడీ స్క్రీన్‌లపై ప్రదర్శించారు. రంగాపురంలో ప్రజలకు ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా కార్డులను బీజేపీ ఎస్.కోట నియోజకవర్గ కన్వీనర్ ఏ.ప్రసాద్, ఓబీసీ మోర్చా రాష్ట్ర మాజీ కార్యదర్శి దొడ్డి సూర్యారావు అందజేశారు. పురిటిపెంటలో నిర్వహించిన కార్యక్రమంలో జెడ్పీటీసీ గార తవుడు, ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక, పురిటి పెంట సర్పంచ్, వైస్ సర్పంచ్‌లు కొంత్యాన విజయలక్ష్మి,మండల సురేష్,సీనియర్ నేతలు బెల్లాన త్రినాథరావు,రేగ సురేష్,మరుపల్లి పీహెచ్‌సీ వైద్యుడు సాయికృష్ణ, పశుసంర్థకశాఖ ఏడీ చంద్రశేఖర్, ఏఓ ధనలక్ష్మి, గృహనిర్మాణశాఖ ఏఈ సీహెచ్.సత్యనారాయణ, పంచాయతీ ఈఓ జనార్ధనరావు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం పరిశీలన

వేపాడ: మండలంలోని వీలుపర్తి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ విధానంలో ఎనీటైమ్ మనీ పద్ధతిలో సాగుచేస్తున్న కూరగాయలు పంటలను వెలుగు ఏపీఎం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండల సమాఖ్య గ్రూపు సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు బుధవారం పరిశీలించారు. ఎఫ్‌పీఓ ఏపీఎం సూర్యనారాయణ, ఎస్ఎఫ్ఏ శంకర్, ఎంటీఎస్ త్రిమూర్తులు,ఈశ్వరరావు, వెంకటరమణ పాల్గొన్నారు.